జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 21 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5



# జాతీయ స్థాయి కీలక ఖనిజాభివృద్ధి కమిటీలో సింగరేణి చైర్మన్

- ♦ నీతి ఆయోగ్ నియమించిన పలు ఖనిజ పరిశ్రమలలో సింగరేణికి అగ్రస్థానం



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 20, ప్రజాజ్యోతి:** దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న కీలక ఖనిజాలను గుర్తించడం, అన్వేషణ జరపడం ఉత్పత్తి చేయడం కోసం ఒక జాతీయ స్థాయి కమిటీని నీతి ఆయోగ్ నవంబర్ 19వ తేదీన నియమించింది. ఈ కమిటీకి చైర్మన్గా ఐఐటి– ఐ ఎస్ ఎం సంస్థ అడ్వైజర్ (మినరల్స్) డాక్టర్ డీకే సింగ్ ను, కమిటీ సభ్యులుగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ (ఐ.ఎం.ఎం.టి) డైరెక్టర్, సింగరేణి సంస్థ చైర్మన్ తో పాటు నైవేలీ లిగ్నైట్ కంపెనీ, కోల్ ఇండియా, గుజరాత్ మినరల్ డెవలప్మెంట్

మిగతా 2 లో...





## ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు

# ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- అధికారులకు అప్పగించిన విధులను అంకిత భావంతో కలిసి పనులు చేసి విజయవంతం అయ్యేలా కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 20, ప్రజాజ్యోతి:** త్వరలో జరిగే ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ గురువారం స్థానిక ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఉత్సవాల సందర్భంగా అధికారులందరూ సమన్వయంతో కలిసి ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు, వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తెప్పోత్సవము, ఉత్తర ద్వారా దర్శనం బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా నామమాత్రపు ధరలతో సౌకర్యాలు కల్పించే విధంగా లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్ కు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత

మిగతా 2 లో...



# కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్...

- ► పనులను సమీక్షించిన కొత్తగూడెం ఏరియా జీఎం షాలేం రాజు

**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 20, ప్రజాజ్యోతి:** ఈ వార్షిక సంవత్సరం 2025–26 లో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది అందులో భాగంగా గురువారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను, క్రీడాకారుల కొరకు ఏర్పాటు చేసిన వసతి గృహాలను సంబంధిత అధికారులు డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ &ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, డివై ఎస్ఈ (సివిల్) కే. రాజా రామ రావు, మరియు ఇతర అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మన కొత్తగూడెం ఏరియా నందు నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్

మిగతా 2 లో...

# గిరిజన గ్రామాల్లో రైతుల జీవనోపాధికి కృషి చేస్తున్న బీఆర్ ఎల్ ఎఫ్

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ వెల్లడి



**భద్రాచలం ,నవంబర్ 20,ప్రజాజ్యోతి :** గిరిజన గ్రామాలలో గిరిజన రైతుల జీవనోపాధి మెరుగుదలను పెంపొందించుకునేల ఈ సంస్థ పని చేస్తుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం చిన్న ,సన్నకారు రైతులలో స్థిరమైన ఆదాయ అభివృద్ధిని ప్రోత్సహించే ప్రయత్నాలలో భాగంగా గిరిజన రైతులను తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం కు 20 మంది రైతులకు అవగాహన కోసం పంపడానికి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన రైతులకు వారికి ఉన్న కొద్దిపాటి భూములలో

మిగతా 2 లో...

# మున్సిపల్ షాపులలో వ్యాపారం కొనసాగించాలి

**ఇల్లందు, నవంబర్ 20, ప్రజాజ్యోతి :** రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వ్యాపారులు మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన షాపులలోనే వ్యాపారం కొనసాగించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. గురువారం జగదాంబ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు మున్సిపాలిటీ అధ్వర్యంలో నిర్మించిన షాపులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వారికే షాపులు కేటాయించాలని కోరారు. వ్యాపారం ఇబ్బందులు పడకుండా ఉండాలని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో షాపులను నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్



బానోత్ రాంబాబు, హరిహరక్షేత్రం చైర్మన్ గందె సదానందం, మునిసిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్...

(మొదటి పేజీ తరువాయి...)

28 నుండి 30 నిర్వహించడం జరుగుతుందని, అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, వివిధ కమిటీలుగా ఏర్పడి కంపెనీ లెవెల్ లో నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్, క్రీడలను ఆడుటకు వస్తున్న క్రీడాకారులకు వసతి గృహము, భోజన వసతి, కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్,సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము, ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే గ్రౌండ్ నందు పర్యటించి ఎటువంటి లోటు పాటులు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ &ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, డివై ఎస్ఈ (సివిల్) కే. రాజా రామ రావు, డివై ఎస్ఈ (ఈ&ఎం) టి. అనిల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి. భీముడు, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ సిహెచ్ సాగర్, మహేష్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కీలక ఖనిజాభివృద్ధి కమిటీలో సింగరేణి ఛైర్మన్

(మొదటి పేజీ తరువాయి...)

కార్పొరేషన్ ల ఛైర్మన్ లు ఇంకా పలు పరిశ్రమల విభాగాల నుండి మరో ఆరుగురిని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ ఉద్దేశాన్ని నీతి ఆయోగ్ వివరిస్తూ 21వ దశాబ్దంలో కీలక ఖనిజాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని , ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్లలోనూ, గనుల్లోనూ, థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, బొగ్గు సీముల్లో ఉన్న కనీసం 10 రకాల కీలక ఖనిజాలను గుర్తించడానికి, దేశంలో కనీసం 20 ప్రదేశాలలో ఉన్న కీలక ఖనిజాల ఉనికిని తెలుసుకొని సత్వరమే అక్కడి శాంపిల్స్ ని పరిశీలించడం, అన్వేషణ జరిపించడం, ఉత్పత్తికి గల అవకాశాలను పరిశీలించడం వంటివి ఈ కమిటీ వారు అధ్యయనం చేయాల్సి ఉంటుందని, అధ్యయన నివేదికను ఏడాదిలోగా సమర్పించాలని కూడా పేర్కొంది. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే విధంగా ఈ కమిటీ చురుకుగా పనిచేయాలని సూచించింది. కీలక ఖనిజాల లభ్యత, విస్తరణ ఎంత ఉంది అనేది గుర్తించి, అనంతరం శాంపిల్ అనాలసిస్ జరిపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కీలక ఖనిజాల ఉనికి నిర్ధారించబడినట్లైతే, పరిశ్రమల వారు సొంతగా కానీ లేదా ఉమ్మడి భాగస్వామ్యంతో, ఇతరులతో కలిసి గాని ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనిపై లోతుగా అధ్యయనం చేసి సంపూర్ణ నివేదికను 12 నెలల లోగా సమర్పించమని నీతి ఆయోగ్ కోరింది. సింగరేణి సంస్థ ఇప్పటికే కీలక ఖనిజాల రంగంలో దూకుడుగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో, సింగరేణి ఛైర్మన్ను జాతీయ కీలక ఖనిజాల కమిటీలో సభ్యునిగా నియమించారు. కీలక ఖనిజాల అన్వేషణ, అధ్యయనం, భవిష్యత్ అవసరాల అంచనా, వ్యూహాత్మక ప్రణాళికల విషయంలో సింగరేణి సంస్థ చురుకుదనం, ముందడుగు చూపినందువల్లే ఈ ప్రాధాన్యత లభించినట్లు భావిస్తున్నారు. దేశ కీలక ఖనిజ ప్రణాళికలను వేగవంతం చేయడంలో, స్వదేశీ వనరుల అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో సింగరేణి పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ నియామకం సంస్థ ప్రతిష్టను మరింత పెంచనుంది.

## గిరిజన గ్రామాల్లో రైతుల జీవనోపాధికి కృషి చేస్తున్న బీఆర్ ఎల్ ఎఫ్

(మొదటి పేజీ తరువాయి...)

చేపల పెంపకం మరియు ఇతర వ్యవసాయానికి సంబంధించిన ఆదాయ మార్గాలు తెలుసుకోవడానికి బీఆర్ ఎల్ ఎఫ్ చర్ల మరియు దుమ్ముగూడెం బ్లాక్ ల నుండి తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం వరకు రైతుల కోసం ఒక ఎక్స్ పోజర్ యాత్ర ద్వారా ఆ విశ్వవిద్యాలయానికి వారిని పంపించి అక్కడ వారికి వ్యవసాయానికి సంబంధించిన సలహాలు సూచనలు అందించడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న కార్యకలాపాలను అర్థం చేసుకున్నందున ఎక్స్ పోజర్ సమయంలో వైవిధ్యభరితమైన మరియు వాతావరణ–స్థితిస్థాపక వ్యవసాయ నమూనాలను అన్వేషించి తిరిగి రైతులు వారి గ్రామాలకు వచ్చిన తర్వాత వారి అభ్యాసాలను అర్థం చేసుకొవడానికి ఈ ప్రాంతంలో జీవనోపాధి జోక్యాలను మరింత బలోపేతం చేయడానికి బి ఆర్ ఎల్ ఎఫ్ సమస్త సభ్యులు సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బి ఆర్ ఎల్ ఎఫ్ సంస్థ ఆర్గనైజర్ నీరజ్, బి ఆర్ ఎల్ ఎఫ్ టీం లీడర్ రాజ్ కృపాల్ మరియు సంస్థ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు

# ప్రశాంతంగా జరిగేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి...)



సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలతల శాఖల అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో ,పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్ కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. భద్రాచలం కరకట్ట,తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం దగ్గర టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం భక్తుల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్లు సరిపడా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ఐటిసి వారి సహకారంతో టెంపరరీ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏకాదశి కార్యక్రమాలతో పాటు భక్తులు దర్శనీయ స్థలాలకు వెళ్లే విధంగా అలాగే ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరిచేందుకు బుజ్జి గొప్ప, బెండలపాడు, రథం గుట్ట, పగిడేరు ప్రాంతాలను దర్శించే విధంగా ఏర్పాటు చేయాలని, గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా ఎస్ హెచ్ జి మహిళలు ఆదివాసి గిరిజన మహిళలతో గోదావరి కరకట్టలపై స్టాల్స్ ఏర్పాటు చేసి సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు ప్రదర్శించేలా చూడాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ తరపున తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం అయిపోయే వరకు భద్రాచలం తో మొదలుకొని ఏకపాక వరకు బార్ షాపులన్నీ బంద్ చేయాలని, ఐటీసీ వారి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకొని గోదావరి బ్రిడ్జి పై సీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఈ సంవత్సరం భక్తులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా చూసి జూట్ బ్యాగులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణంలో డస్ట్ బిన్ లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం గోదావరిలో బోటింగ్ పాయింట్ లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచి గజఈతగాళ్లను సిద్ధం చేసి పర్యాటకులు నామమాత్రం రుసుముతో గోదావరిలో విహరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సరిపడా ప్రసాదం కౌంటర్లు లడ్డు కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులు చిన్న పిల్లలు తప్పిపోయిన సమాచారం అందించడానికి ప్రధానమైన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఐటీడీఏ పీవోబి.రాహుల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, దేవస్థానం ఈఓ దామోదర్ రావు,కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్పీ పాల్వంచ సతీష్ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు కై సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 20, ప్రజాజ్యోతి:** హైదరాబాదులో 72వ సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా కొత్వాలకు సన్మానం రైతుల శ్రేయస్సుకై సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, 72వ అఖిలభారత సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ గన్ ఫౌండరీ లోని సహకార విద్య శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గత మూడు పర్యాయాలుగా సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికై రైతాంగానికి విశేష సేవలు అందించిన వారిని సన్మానించారు. కొత్వాల రెండుసార్లు ఉత్తమ సొసైటీ అధ్యక్షునిగా పాల్వంచ సొసైటీని రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీ అవార్డులు పొందేలా కృషి చేశారు. డిసిసిబి డైరెక్టర్ గా డిసిఎంఎస్ చైర్మన్ గా రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గా గత 21 సం/ గా పాల్వంచ సొసైటీ అధ్యక్షుని గా రైతాంగానికి సేవలందిస్తున్న కొత్వాల శ్రీనివాస రావు ను కొత్తగూడెం సొసైటీ అధ్యక్షునిగా కొనసాగుతున్న మండే వీరహనుమంతురావు, చర్ల సొసైటీ అధ్యక్షుడుగా ఉన్న పరుచూరి రవికుమార్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వారిని ఎంపిక చేసి గురువారం హైదరాబాదులో వారిని శాలువా,మెమెంటో,ప్రశంసా పత్రంతో సన్మానించారు ఖమ్మం జిల్లా నుండి సామినేని వెంకటేశ్వరరావు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి చల్లగుండ్ల కృష్ణయ్యలను సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గన్ఫౌండరీ లో జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ సహకార రంగంతోనే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకార విద్యా శిక్షణ సంస్థ తెలంగాణ సహకార యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ,నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి,నాఫ్సికాబ్ వైస్ చైర్మన్,కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు, కే సి టి సి పొనగంటి రాజయ్య, తదితరులు సీనియర్ సొసైటీ అధ్యక్షులను శాలువా మెమంటోలతో సన్మానించారు.

## ఏరియా క్రీడాకారులకు సన్మానం...



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 20 – ప్రజాజ్యోతి:** నాగపూర్ లో జరిగిన కోల్ ఇండియా స్థాయి బాడీ బిల్డింగ్ , వెయిట్ లిఫ్టింగ్, పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ విచ్చేశారు. కోఆర్డినేటర్ భీముడు గారి ఆధ్వర్యంలో సీల్ లో స్వర్ణ పతకం సాధించిన వారికి సన్మానించడం జరిగింది. ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించి కంపెనీకి మంచి పేరును తీసుకొచ్చేందుకు పవన్, రామకృష్ణకి అభినందనలు తెలియజేశారు. పవన్, రామకృష్ణ ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మేనేజ్మెంట్ తో మాట్లాడి మాకు మెరుగైన సౌకర్యాలు కల్పించేతట్టు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భీముడు, మరియు నాయకులు పోషం శ్రీనివాస్, సాగర్, గోపి కుమార్, జయరాజు, చిలక రాజయ్య, గౌస్, భరత్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, నాగ మోహన్, దాసి రవీంద్ర, యాకుబ్, దేగల నాగేశ్వరరావు, జనార్ధన్, కీర్తి కుమార్, జయరాజు, సాంబశివరావు, రాజేశ్వరరావు, కీధరపు సత్యనారాయణ, అశోక్, వెంకటేశ్వర్లు, అనుకరాజు, అంకుస్ , కిషోర్, కిరణ్, వెంకట్రావు, సురేష్, తదితరులు పాన్గొన్నారు.

# బలరాం నాయకత్వానికి జాతీయ గుర్తింపు

- **జాతీయ కీలక ఖనిజ కమిటీలో సింగరేణి సిఎండి బలరాం**



**సింగరేణి ప్రతినిధి, నవంబర్ 20, ప్రజాజ్యోతి :** సింగరేణిని గత రెండేళ్లలో జాతీయస్థాయిలో ముందుండే మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దిన సంస్థ సిఎండి బలరాం నాయకత్వానికి మరోసారి ఘనమైన గుర్తింపు లభించింది. దేశంలో కీలక ఖనిజాల అన్వేషణ, ప్రణాళిక, భవిష్యత్ వ్యూహాల కోసం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి క్రిటికల్ మినరల్స్ కమిటీలో సింగరేణి సిఎండి బలరాంను సభ్యుడిగా ఎంపిక చేసింది. దీనితోపాటు, దేశంలోని ప్రముఖ పబ్లిక్ సెక్టార్ మైనింగ్ సంస్థల చైర్మన్లు, కేంద్ర శాస్త్రీయ సంస్థల నిపుణులతో సమానంగా సింగరేణి ఈ వేదికలో చోటు దక్కించుకోవడం, సంస్థలో బలరాం తీసుకొస్తున్న మార్పులు, ముందుచూపు, వ్యూహాత్మక దృక్పథం ఎంత ప్రాధాన్యం సంతరించుకున్నాయో మరోసారి బయటపెట్టింది. ఇప్పటికే సింగరేణి బొగ్గు సీముల్లో, ఓవర్‌బర్డెన్ డంపుల్లో, థర్మల్ స్టేషన్లలో ఉత్పత్తయ్యే యాష్‌లో కీలక ఖనిజాల అన్వేషణకు ముందుగానే పునాది వేసింది. దీంతో ఈ సామర్థ్యాన్ని గుర్తించిన నీతి అయోగ్, దేశవ్యాప్తంగా కీలక ఖనిజాల మ్యాపింగ్, శాంపిల్ అనాలసిస్, ఉత్పత్తి అవకాశాల రూపకల్పనలో సిఎండి బలరాం సలహాలు కీలకంగా ఉపయోగపడతాయని భావించింది. దాంతో పాటు ఈ జాతీయ కమిటీ రాబోయే ఏడాదిలో దేశ ఖనిజ భవిష్యత్తుపై సమగ్ర నివేదికను రూపొందించే సమయంలో సింగరేణి ముద్ర తప్పనిసరిగా పడనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, దేశ ఖనిజ వ్యూహ నిర్మాణంలో సింగరేణి పాల్గొనడం సంస్థ ప్రతిష్టను మరింత పెంచడమే కాక, భవిష్యత్ కీలక ఖనిజ ప్లానింగ్‌లో సిఎండి బలరాం చూపుతున్న నాయకత్వం దేశ దృష్టిని ఆకర్షించిందనే మరో స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది.

## కంపెనీ స్థాయి క్రీడలు ప్రారంభం





**ఇల్లందు, నవంబర్ 20, ప్రజాజ్యోతి:** ఇల్లందు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైసిఓఏ క్లబ్ వేదికలో సింగరేణి 11 ఏరియాల నుండి కంపెనీ ఎంపికైన 6 జట్ల కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీలను గురువారం జియం వి కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా ఉద్యోగుల పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని వారికి మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు ఏ ఇతర కంపెనీలలో లేని విధంగా సింగరేణి సంస్థ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. కంపెనీ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని తమ తమ క్రీడలలో సత్తా చాటి కంపెనీ పేరు ప్రతిష్టలు నిలపాలని కొనియాడారు. ఈ కంపెనీ స్థాయి పోటీలలో సింగరేణి వ్యాప్తంగా మొత్తం (6) రీజియన్ లెవల్ లో ఎంపిక అయిన క్రీడాకారులు పాల్గొనేందుకు వచ్చారని పేర్కొన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా లెవెల్ లోజరిగే వాలీబాల్ పోటీలకు పంపుతామని తెలిపారు. కోల్ ఇండియా లెవెల్ లో రాణించి సింగరేణి ప్రతిభ చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు ఎజి శివ ప్రసాద్, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, డివైజియం (పర్సనల్) అజ్మీరా తుకారాం, స్పోర్ట్స్ అసిస్టెంట్ సుపర్వైజర్ జాన్ వెస్లీ, డివైపియం శ్యాం ప్రసాద్, కార్యదర్శి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి అజయ్, జనరల్ సెక్రటరి దాట్ల శ్రీకాంత్, ఆర్గనైజింగ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సావాలను జయప్రదంచేయండి.

- **21న జూలూరుపాడు రానున్న రాష్ట్ర ప్రచార జాతాకు ఘనస్వాగతం పలకండి.**
- **మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు**



**జూలూరుపాడు నవంబర్ 20,( ప్రజా జ్యోతి ):** సీపీఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభ విజయవంతం కోసం సీపీఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం,సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ నాయకత్వాన నవంబర్ 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్త గూడెం వరకు నిర్వహించే ప్రచార జాతను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, పిలుపునిచ్చారు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిపి అనేక త్యాగాలు చేసిన పార్టీ సీపీఐ మాత్రమేనాని, కార్మిక,విద్యార్థి, రైతు,మహిళా, వ్యవసాయ కార్మిక, యువజన, అనేక ప్రజా సంఘాలను నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటలు నిర్వహించిందని ఈ దశాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తార్పణంతో ప్రజల కోసం పోరాటలు నిర్వహించి , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించి భూమిలేని పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన పార్టీ సిపిఐపార్టీ అని వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు, దేశ స్వతంత్రం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిర్వహించిన పోరాటాలను త్యాగాలను నేటి యువతరానికి గుర్తు చేస్తూ ఈనెల 21న సాయంత్రం 6 గంటలకు జూలూరుపాడుకు ఈ జాత చేరుకుంటుందని జూలూరుపాడు మండల కేంద్రంలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి, ఎస్కే నాగుల్ మీరా సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, వల్లమల్ల సామేలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాస రోశయ్య, దేవినేని రాము చలగొండ్ల సతీష్, యలమద్దిసాయి కృష్ణ,AIYF జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో అధికారుల బదిలీలు..

**సింగరేణి ప్రతినిధి, నవంబర్ 20, ప్రజాజ్యోతి :** సింగరేణి యాజమాన్యం గురువారం పలు ఈ అండ్ ఎం, మైనింగ్ అధికారుల బదిలీలు చేసింది. అందులో విజిలెన్స్ జియం గా ఉన్న ప్రసాద్‌రావును స్టోర్స్ కార్పొరేట్‌కు మార్చగా, స్టోర్స్ జిఎం గా పనిచేస్తున్న పాలపర్తి ఎలీషాను ఒసిపిస్ కార్పొరేట్‌కు బదిలీ చేసింది. ఆర్జీ 3 ఏరియా ఇంజినీర్‌గా ఉన్నవై. విజయ శేఖర్ బాబును డైరెక్టర్ ఈ అండ్ యం ఎస్ఓ గా నియమించారు. మెయిన్ వర్క్ షాప్ లో ఎజిఎం గా పనిచేస్తున్న పి. రాజీవ్‌కుమార్‌ను విజిలెన్స్ హెచ్ఓడి బాధ్యతలు అప్పగించారు. వీటితో పాటు మరికొందరు మైనింగ్ అధికారులను కూడా యాజమాన్యం బదిలీ చేసినట్లు తెలిపింది. కొత్త పోస్టింగులకు అధికారులు వెంటనే హాజరుకావాలని ఈఈ సెల్ జిఎం మురళీధరరావు ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యమే.. ప్రమాదానికి కారణం



**సింగరేణి ప్రతినిది, నవంబర్ 20, ప్రజా జ్యోతి ;** సింగరేణిలో కొన్ని ప్రమాదాలు అనివార్యమై జరుగుతుంటే.. మరికొన్ని ఉద్యోగుల ఏమరపాటు వల్ల జరుగుతాయి. అయితే ఇసారి జరిగిన ఓ ప్రమాదం మాత్రం కచ్చితంగా అక్కడి అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగినట్టు కార్మికులు ఆరోపిస్తున్నారు. భూపాలపల్లి ఏరియా 8 ఇంక్లైన్‌లో గురువారం జరిగిన ప్రమాదం అక్కడి అధికారుల నిర్లక్ష్యాన్ని మరోసారి బయటపెట్టింది. ఈ ఘటనలో గాయపడిన ఉద్యోగి డిపెండింగ్ ఎంప్లాయిమెంట్ కింద సింగరేణిలో చేరినవాడు. ఇటీవలే విటిసి పూర్తి చేసుకుని, కేవలం నెలరోజులుగా మాత్రమే విధులకు వస్తున్నాడు. అయినా అతన్ని మొదటి షిఫ్ట్ లో ట్రామర్ పని చేయాలని అధికారులు ఆదేశించినట్టు సమాచారం. కొత్తగా వచ్చిన ఉద్యోగి, ఆ పనికి సంబంధం లేని వ్యక్తి అయినప్పటికీ ఆదేశాల మేరకు పని చేస్తుండగా యంత్రంలో చేయి చిక్కుకుని చూపుడు వేలు తీవ్రంగా గాయపడింది. ప్రమాదం తర్వాత భూపాలపల్లి ఏరియాలో తగిన వైద్య సదుపాయాలు లేకపోవడంతో అతన్ని వెంటనే హైదరాబాద్‌కు తరలించారు. సంబంధం లేని పనులు అప్పగించడం, భద్రతా చర్యలు పాటించకపోవడం, అత్యవసర వైద్య పరిచర్యలు అందకపోవడం వంటి అంశాలు కార్మికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కార్మిక వర్గాలు యాజమాన్యాన్ని కోరుతున్నాయి.

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి




**బూర్గంపహాడ్,నవంబర్ 20(ప్రజా జ్యోతి ):** ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యులు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాథోడ్ తుకారం అన్నారు. మండలంలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, వ్యాక్సినేషన్, ఇతర రికార్డులు, మందులు,ఓపీ రికార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.ఎక్కువగా గర్భిణీలకు పిహెచ్సిలోనే డెలివరీలు చేయాలని,గ్రామస్థాయిలో వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని సూచించారు.ముఖ్యంగా ఎన్ సిడి స్క్రీనింగ్ తప్పనిసరిగా ప్రతి ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్ పి సమన్వయంతో ప్రతి ఒక్కరు 5-10 మంది డైలీ స్క్రీనింగ్ చేయాలని కోరారు.
ఎన్ సిడి స్క్రీనింగ్ సమయానికి చేయని యెడల బీపీ షుగర్ క్యాన్సర్, పక్షవాతం లాంటి వ్యాధులు వచ్చి మరణించే అవకాశం ఉందని,ఎన్సీడీ క్యాంపులు నిర్వహించి స్క్రీనింగ్ చేయాలనిఆదేశించారు. ఎన్సీడీ కార్యక్రమం పై ఆన్లైన్ లాగిన్ చేయించి ప్రోగ్రాం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పి హెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీ సాహితి, పిఓ ఎన్ సి డి మధువరన్, డాక్టర్ ప్రసాద్, ఎన్ సి డి సూపర్వైజర్ హరి క్రిషన్ పాల్గొన్నారు.

## నేడు ఆర్టీసీ డయల్ యువర్ డిఎం



**కొత్తగూడెం, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** కొత్తగూడెం ఆర్టీసీలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లుగా కొత్తగూడెం డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రేయోభిలాషులు, విద్యార్థిని, విద్యార్థులు. వ్యాపార వర్గాలు మరియు అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్టీసీ అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫోన్ చేయవలసిన నెంబర్ –9959225959.

## 10 కేజీల ఐ ఈ డి బాంబు నిర్వీర్యం



**చర్ల, నవంబర్ 20: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా ఉస్పరి గ్రామం భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మావోయిస్టుల కుట్రలను భద్రతా దళాలు చిహ్కా–ఉస్పరి రహదారిపై 10 కిలోల ఐ ఈ డి ని ధ్వంసం చేశాయి.భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ బి డి ఎస్ బీజాపూర్ నుండి ఒక బృందం భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉస్పరి ప్రాంతంలో గస్తీ శోధనలో ఉండగా ఆపరేషన్ సమయంలో విద్యుత్ తీగ కనిపించిగా చుట్టుపక్కల ప్రాంతాన్ని పూర్తిగా శోధించారు.ఈ శోధన సమయంలో సుమారు 10 కిలోల బరువున్న కమాండ్ ఐ ఈ డి గుర్తించి స్టీల్ టిఫిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఐ ఈ డి ని బీజాపూర్ బి డి ఎస్ బృందం జాగ్రత్తగా సురక్షితంగా అక్కడికక్కడే నిర్వీర్యం చేసింది.

## సెక్రటరీలు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలి: ఎంపీడీవో సంకీర్త్



**పినపాక,నవంబర్ 20(ప్రజాజ్యోతి ):** గ్రామాల్లో తమ పరిధిలో ఉన్న సమస్యలపై సెక్రటరీలు దృష్టిసారించాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ కార్యాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. శానిటేషన్ , గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. అలాగే ఇంటి పన్నుల వసూలు 100% పూర్తి చేయాలన్నారు. వివరాలను రిజిస్టర్ లో క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు . ఈ సమావేశంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, గ్రామ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలు ఒత్తిడిని జయించి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి: డాక్టర్ దుర్గాభవాని



**పినపాక,నవంబర్ 20(ప్రజాజ్యోతి ):** గర్భిణీ స్త్రీలు ఒత్తిడిని నివారించాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని డాక్టర్ దుర్గ భవాని సూచించారు. గురువారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్సీ క్లినిక్ లో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా మొదటి మూడు నెలల్లో , ప్రసవానికి ముందు , తర్వాత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ముఖ్యమైన జాగ్రత్తలు వివరించారు.మూడవ నెల నుండి ఎడమ వైపు తిరిగి పడుకోవడం మంచిదన్నారు. తగినంత విశ్రాంతి తీసుకోవడం తల్లి , బిడ్డ ఆరోగ్యానికి చాలా ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# ఈ నెల 30 వరకు జనగణన 2027 ప్రీ-టెస్ట్

- 34 ప్రశ్నలతో మండలంలో ఏడు గ్రామాలలో సర్వే
- ఆపరేషన్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ డైరెక్టర్ భారతి హోలికేరి( ias)



**పినపాక,నవంబర్ 20(ప్రజాజ్యోతి ):** ప్రీ టెస్ట్ జనగణన – ఇంటి గణన కార్యక్రమం పకడ్బందీగా ఏ తప్పులు లేకుండా నిర్వహించాలని తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ భారతి హోలికేరి అన్నారు. గురువారం మధ్యాహ్నం పినపాక మండలం తోగూడెం గ్రామంలో జరుగుతున్న జనగణన ప్రీ టెస్ట్ సర్వేను డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు తో కలిసి పరిశీలించారు . నేరుగా ఇంటింటికి తిరుగుతూ ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆన్లైన్ వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన ఎన్యూరేటర్లు డిజిటల్ లేఅవుట్ యాప్ లో ఇండ్లకు జియోట్యాగింగ్ చేశారన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి హౌస్ లిస్టింగ్ యాప్ లో వివరాలు సేకరిస్తున్నారు. ఇంటి యజమాని పేరు, ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు , రైస్ తింటారా , లేదంటే గోధుమలు, జొన్నలతో చేసిన రొట్టెలు తింటారా , ఉండేది పెంకుటిల్లా ,కాంక్రీట్ స్లాబా , ఇటుకలతో కట్టిన గోడలా , మట్టి గోడలా ,టాయిలెట్ ఉందా , ఉంటే దానికి పైకప్పు ఉందా ,డ్రైనేజీ సౌకర్యం ఉందా ,ఇంట్లో టీవీ ఉందా, ఉంటే డీటీహెచ్ కనెక్షన్ ఉందా, టూవీలర్, కారు ఉన్నాయా? వంటి వివరాలు అడుగుతూ వెంటవెంటనే యాప్లో నమోదు చేస్తున్నారన్నారు. ఈ ప్రీ–టెస్ట్ లో పినపాక మండలంలోని జానంపేట, సింగిరెడ్డిపల్లి, ఏల్చిరెడ్డి పల్లి, అల్లంపల్లి, గడ్డంపల్లి, పినపాక, బయ్యారం గ్రామాలు ఎంపికయ్యాయని తెలిపారు.ఈ సర్వే పూర్తిగా డిజిటల్ పద్ధతిలో యాప్ ద్వారా నిర్వహిస్తారని ఇందుకు ఎంపికైన 7 రెవెన్యూ గ్రామాలకు 57 బ్లాకులుగా విభజించి, 41 మంది ఎన్యూమరేటర్లు, ఏడుగురు సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సర్వేను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రిన్సిపాల్ సెన్సస్ ఆఫీసర్ గా,చార్జ్ ఆఫీసర్ గా తహశీల్దార్ గోపాలకృష్ణ పర్యేక్షిస్తారని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. 2027లో నిర్వహించే పూర్తి స్థాయి సర్వేకు ఇది ప్రీ మోడల్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ ఆర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు, సెన్సెస్ ఆఫీసర్లు సతీష్, హిమవర్ష, హరిత, వినయ్, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం సామూహిక కృషి అవసరం

- జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్.



**పాల్వంచ (టౌన్),నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని బంజారా భవన్‌లో ఈ రోజు నిర్వహించిన జేఏసీ సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మన హక్కులను సాధించుకోవడానికి ప్రతి నాయకుడు,సభ్యుడు కృషి చేయాలని కోరారు.కమిటీ నిర్ణయాలు, ఎజెండా, భవిష్యత్ కార్యక్రమాల్లో అందరూ ఐక్యతతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రాద్రి జిల్లాకు చెందిన జేఏసీ నాయకులంతా ఈ సమావేశంలో పాల్గొని జరగబోయే నిర్ణయాలను విజయవంతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బంజారా భవన్ అధ్యక్షుడు బాలు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య చందు నాయక్,సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బద్రు నాయక్,శివా నాయక్,యువ సేన జిల్లా అధ్యక్షుడు భరత్ నాయక్,పాల్వంచ మండల అధ్యక్షుడు పరమేష్ నాయక్,కోర రాములు,బానోతు నాగేశ్వరరావు,వీరన్ గాంధీ,సేవాలాల్ సేన మహిళా ప్రధాన కార్యదర్శి మంజుల బాయి,సూరారం మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, ఇస్లావత్ రాందాస్ నాయక్,రవి నాయక్,హీరాలాల్,బాలకృష్ణ, జవాన్,బానోత్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రష్యా పర్యటన ముగించుకుని వచ్చిన జేఏసీ చైర్మన్ డా. శంకర్ నాయక్ కి ఘన స్వాగతం



**పాల్వంచ (టౌన్),నవంబర్ 20(ప్రజాజ్యోతి ):** రోబోటిక్ సర్జరీ,ఆధునిక వైద్యం అంశాలపై రష్యా పర్యటన పూర్తి చేసుకుని కొత్తగూడెంకు చేరుకున్న జేఏసీ చైర్మన్,ప్రముఖ వైద్యుడు డాక్టర్ శంకర్ నాయక్ కు గురువారం నాడు స్థానిక నాయకులు,ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్,భద్రాచలం బి.ఈ.డి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్,ఎస్ బీఐ బ్యాంక్ మేనేజర్ బాధవత్ జగన్,జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంలో రమేష్ రాథోడ్ మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలు మరింత చేరువ కావాలని,ఆధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి రావడం అత్యవసరమని అభిమతం వ్యక్తం చేశారు.రోబోటిక్ సర్జరీ వంటి ఆధునిక వైద్యం పేద మరియు వెనుకబడిన వర్గాలకు చేరాలి అని కోరారు.కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి కాన్సిరాం,బానోతు రమేష్, గుగులోత్ శంకర్,బానోతు రమేష్, గుగులోత్ రంగా నాయక్,మురళి, హరి తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపురంలో జన సేవా దల్ శిక్షణా శిబిరం

- శిక్షణా శిబిరంలో పాల్గొన్న సి పీ ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు.



**చర్ల, నవంబర్ 20: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం తిప్పాపురం గ్రామంలో జన సేవా దల్ శిక్షణ శిబిరాన్ని 200మందితో సి పీ ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు .ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సి పీ ఐ కి భారత గడ్డపైన వందేళ్లు అయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే శత వసంతాల ఉత్సవాలు ముగింపు బహిరంగ సభలో ఐదు లక్షల మందితో 45 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్న సందర్భంగా శత వసంతాల వేడుకలతో సి పీ ఐ కు పూర్వ వైభవం వస్తుందని వసంతాల ముగింపు వేడుకలకు వేలాదిమంది జన సేవాదళ్ కార్యకర్తలను సిద్ధం చేస్తున్నామన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకే ఈ జన సేవాదళ్ సంక్షోభ సమయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు యువతకు ఈ శిక్షణ అవసరమని సామాజిక సేవా కార్యక్రమాల్లో జనసేన భాగస్వామ్యం కావాలని అందుకే భద్రాద్రి జిల్లా నుంచి 3000 మంది ఎర్రసైనికులను సిద్ధం చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాలలో జన సేవాదళ్ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.నైపుణ్యంతో కూడిన జన సేవాదళ్ రెడ్ షర్ట్ వాలంటరీ శిక్షణను ఇవ్వటానికి సి పీ ఐ రాష్ట్ర సమితి సభ్యులు. సిద్ధినేని కర్ణ కుమార్. పాల్గొని ఇన్స్ట్రక్టర్ గ శిక్షణ ఇవ్వడం జరిగింది అని శిక్షణ కొనసాగుతూ ఉన్నది అని ఈ శిక్షణలో 200 మంది యువత పాల్గొంటున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. అడ్డగర్ల తాతాజీ. సిపిఐ మండల కార్యదర్శి. నుప పోతయ్య. మండల సహాయ కార్యదర్శిలు. కోటి ముత్యాలరావు. చల్లా లక్ష్మీనారాయణ. మండల కార్యవర్గ సభ్యులు. నుప. తిరుపతిరావు. పాలంచ రామారావు. కోడి రెక్కల రాజారావు. కట్ట నాగేశ్వరరావు. మండలా ఆర్గనైజర్ ఎస్ కే జాకీర్ హుస్సేన్ .నూప మోతీరు. కల్లూరి సీతారాములు. పాలెం సత్యనారాయణ.మడకం చుక్కయ్య. మడకం వెంకట్. దబ్బా శంకర్. నూప రాము. విజయ్. సుబ్బారావు సున్న వెంకటరావు. కొమర వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

# క్షయ నిర్మూలన, గర్భిణీ సేవల బలోపేతంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

♦ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్



**టేకులపల్లి,నవంబర్ 20,ప్రజాజ్యోతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆకస్మికగా గురువారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంజక్షన్ గదిని ఫార్మసీ స్టోర్ ని రక్త పరీక్షల గదిని,టీకాల నిల్వ గదిని, కాన్పుల గదిని ఇన్ పేషెంట్ వార్డ్ ని పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలను ఇచ్చారు. క్షయ వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించడానికి క్షేత్రస్థాయిలోని సిబ్బంది సరైన చర్యలు తీసుకొని వ్యాధి గ్రస్తులను త్వరితగతిన గుర్తించడానికి పరీక్ష నిమిత్తం అనుమానితుల నుండి తెమడ నమూనాల సేకరణ సంఖ్యను మరింత పెంచాలని తద్వారా వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించి సకాలంలో చికిత్సను అందించడం ద్వారా క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు. టీ హబ్ ద్వారా చేసే రక్త పరీక్షల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను మరింత మెరుగుప రుచుకోవాల ని, గ ర్భిణీ స్త్రీలను త్వరితగతిన గుర్తించి వారికి కావాల్సిన అన్ని రకాల వైద్య సేవలను సకాలంలో అందించాలని, హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి సుఖ ప్రసవం అయ్యేంతవరకు నిరంతర సేవలందించాలని ఆదేశించారు.అలాగే ఆరోగ్య శాఖ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో మరింత కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కందుల దినేష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, ఫార్మసీ ఆఫీసర్లు ధర్మపురి రవికుమార్, కిరణ్ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మా మీద చేసిన ఆరోపణలు అవాస్తవం

♦ కుటుంబ వేధింపులపై పాల్వంచ దంపతుల ఆవేదన.



**పాల్వంచ (టౌన్), నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** పాల్వంచ ఒడ్డుగూడెం ప్రాంతంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న మహమ్మద్ రహమత్ ఖాన్,ఆయన భార్య గులాబ్‌షా తాము ఎదుర్కొంటున్న కుటుంబ వేధింపులపై పాత్రికేయుల ముందుకు వచ్చారు.తల్లి ముంతాజ్ బేగం,అన్నయ్య సాబిర్ ఖాన్,మరో తమ్ముడు కలిసి తమపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రహమత్ ఖాన్ తెలిపారు. తమపై మానసికంగా వేధింపులకు గురిచేస్తూ ఊర్లో ఉండనివ్వకుండా, ఇంటికి రావనివ్వకుండా,ఉపాధి దొరకకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.“నేను బెదిరింపులు చేస్తున్నానని ఆరోపణలు పూర్తిగా అబద్ధం.బెదిరించే వాడినైతే నేను ఎందుకు ఇంటి నుండి బయటకు వచ్చే వాణ్ని? వాళ్ల వేధింపులు భరించలేకనే రెండునెలల క్రితం నేను ఇంటిని విడిచిపెట్టాను,” అని రహమత్ ఖాన్ స్పష్టం చేశారు. తల్లి,చెల్లిని చూడడానికి కూడా కుటుంబ సభ్యులు అడ్డుపడుతున్నారని,భసవతారక కాలనీలో జరిగిన కుటుంబ కార్యక్రమంలో తమ బావమరిది ఇమ్రాన్‌పై తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులను కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు.అయితే పోలీసులు విచారణ చేసి ఆరోపణలు తప్పుడు అని నిర్ధారించారని వెల్లడించారు. “ఇక మానసిక ప్రశాంతత లేకుండా పోయింది.మాకు చావే శరణ్యంగా అనిపిస్తోంది,” అని రహమత్ ఖాన్ వేదన వ్యక్తం చేశారు.తమ ఇచ్చిన ఫిర్యాదుపై పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఇదంతా తమ అన్నయ్య పథకం ప్రకారమే జరుగుతోందని, సూర్యాపేటలో కేసు నమోదైన తమ మేనమామ అఫ్రోజ్ ఈ కక్షసాధనలో భాగమై అత్తయ్యవారితో కలిసి కుట్రలు చేస్తున్నారని రహమత్ ఖాన్ ఆరోపించారు. దంపతులు తక్షణ న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# 60 కేజీల కల్తీ నెయ్యి పట్టివేత



**భద్రాచలం, నవంబర్ 20,ప్రజాజ్యోతి ;** భద్రాచలంలోని విజయభాస్కర్ థియేటర్ సమీపంలో ఉన్న ఓ లాడ్జిలో 60 కేజీల కల్తీ నెయ్యిని గురువారం భద్రాచలం పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు ఆ లాడ్జీలో తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో ఓ గదిలో ఉన్న భద్రాచలంకు చెందిన మల్లికార్జున్, శ్రీనివాస్, శ్రీకర్ అనే వ్యక్తులు వద్ద ఈ కల్తీ నెయ్యి పట్టుబడింది. దీంతో ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు ఈ విషయమై సమాచారం ఇచ్చి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 106 ఏ గవర్నర్ గా చారుగుల్లా శ్రీనివాస్



**భద్రాచలం టౌన్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** ఖమ్మం పట్టణం వాసవి గార్డెన్స్ లో జరిగిన నూతన సంవత్సరం 2026 కాలానికి ఉమ్మడి ఖమ్మంజిల్లా గవర్నర్ నియామక ప్రక్రియలో భాగంగా భద్రాచలం వాస్తవ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్య వైశ్య మహాసభ తాజా మాజీ అధ్యక్షులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చారుగుళ్ళ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఇటు భద్రాచల పట్టణం, జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చారుగుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ వి 106 ఏ ను సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లో ప్రథమ స్థానంలో ఉంచడానికి శాయశక్తుల ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోకల నాగేశ్వర రావు, అద్దంకి శ్రీనివాసమూర్తి, రీజియన్ చైర్మన్ సీమకుర్తి రాజ మనోహర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రేపాక ధనుంజయ రాజ మనోహర్, సముద్రాల అనిల్ కుమార్ పెనుగొండ సంతోష్ ధూప కుంట్ల అనిల్ మరియు ఇతర వాసవి క్లబ్ నాయకులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ఎన్నికల నిర్వహకులుగా గుమ్మడ వెల్లి శ్రీనివాస్, ఎలక్షన్ ఆఫీసర్ గా కడవెండి శ్రీనివాస్, రేగురి హనుమంతరావు, దోసపాటి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీ శివ కుమార్, కొత్త వెంకటేశ్వరరావు సభ్యులుగా వ్యవహరించడం జరిగింది.

# జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఆశ్రమ విద్యార్థులు




**టేకులపల్లి,నవంబర్ 20,ప్రజాజ్యోతి :** ప్రభుత్వ గిరిజన ఆశ్రమం పాఠశాల కోయగూడెం విద్యార్థులు గిరిజన సంక్షేమశాఖ భద్రాద్రి కొత్తగూడెం ఐటిడిఎ భద్రాచలం జిల్లా స్థాయి క్రీడల పాఠశాల కిన్నెరసాని నందు జరిగిన క్రీడలలో సీనియర్ అండర్17లో బి.జగదీష్ గోల్డ్ మెడల్, సెకండ్ ప్రైజ్, టెన్నికెట్, అండర్ 17లో సాయి కిరణ్ గోల్డ్ మెడల్, సెకండ్ ప్రైజ్ అండర్ 14లో బి.జస్వంత్ ,బి. శేషు. గోల్డ్ మెడల్ టెన్నికెట్ ఫస్ట్ ప్రైజ్ సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాలు డి. నాగేశ్వరరావు అభినందించారు. అలాగే విద్యార్థుల ప్రతిభను కనబరిచిన బి. మోతిలాల్ పీడీ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రాజు,హాము, రమాదేవి, కిషోర్ సింగ్ , సైదులు, జానకి, లక్ష్మీ నారాయణ,వెంకటేశ్వర్లు, మంగమ్మ, రాంబాబు, భద్రూ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు కోసం సహకార సంఘాల బలోపేతానికి కృషి అవసరం

♦ -మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు.



**పాల్వంచ(టౌన్),నవంబర్ 20(ప్రజా జ్యోతి):** 72వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ గన్ ఫౌండరీలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కొత్వాల రైతుల శ్రేయస్సు కోసం సహకార సంఘాల బలోపేతం అత్యంత ముఖ్యమని,ప్రతి నాయకుడు ఈ దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సహకార విద్యా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గత మూడు పర్యాయాలుగా సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికై రైతాంగానికి విశేషంగా సేవలందించినందుకు కొత్వాలకు శాలువా,మెమెంటో,ప్రశంసాపత్రం అందజేశారు.ఆయన నాయకత్వంలో పాల్వంచ సొసైటీ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ఉత్తమ సొసైటీ అవార్డులు అందుకోవడం గుర్తించదగిన విషయం. గత 21 సంవత్సరాలుగా పాల్వంచ సొసైటీ అధ్యక్షునిగా,అలాగే డిసిసిబి డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ పదవుల్లో పనిచేసి రైతులకు అనేక సేవలు అందించిన కొత్వాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు,చర్ల సొసైటీ అధ్యక్షుడు పరుచూరి రవికుమార్‌తో పాటు ఎంపిక చేశారు. అలాగే ఖమ్మం జిల్లా నుండి సామినేని వెంకటేశ్వరరావు,ఐలూరి వెంకటేశ్వరరెడ్డి,చల్లగుండ్ల కృష్ణయ్యలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార విద్యా శిక్షణ సంస్థ & తెలంగాణ సహకార యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ,నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి,నాఫ్సికాబ్ వైస్ చైర్మన్ & కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు,కేసీటీసీ పొనగంటి రాజయ్య తదితరులు పాల్గొని సీనియర్ సొసైటీ అధ్యక్షులను శాలువా,మెమెంటోలతో సత్కరించారు.

# కోయగూడెం ఆశ్రమ పాఠశాల లో వైద్య శిబిరం



**టేకులపల్లి,నవంబర్20,ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో గురువారం కోయగూడెం ఆశ్రమ హైస్కూల్లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో అవసరమైన పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి చికిత్సను అందించడం జరిగింది. చలి కాలంలో వచ్చే చర్మ సంబంధ అంటు వ్యాధులు,వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం, వ్యాయామం వంటి అంశాల ఆవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగింది అనంతరం వంటశాలను సందర్శించి వంట చేసే సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధరావత్ నాగేశ్వరరావు,వార్డెన్ బి. నాగేశ్వర రావు, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, ఏఎన్ఎంలు రమా కుమారి, వెంకటరమణ,స్టాఫ్ నెర్స్ సునీత పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, నవంబర్ 20,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి గురువారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకర బెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.